# స్వరమేళనం

## బుద్ధి యజ్ఞమూర్తి

రాత్రి వెన్నెల లేదు. స్నానించి వొచ్చి జుట్టు ఆరబెట్టుకుంటూ వున్నాను. ఒంటరితనంతో బరువుగా, దిగులుగా వుంటోంది నా హృదయం. ఇంత అందమైన దేహముండీ నాకిట్లాంటి రాత ఎందుకు రాసివుందా అని బాధపడుతూ వున్నాను.

అప్పుడే నా చెవులకు వినవచ్చింది ఎవరో పాడుతోన్న శబ్దం. ఆలోచనలను ఆపి ఆసక్తిగా ఆలకించాను. పక్కింటిలోంచే "ఎంత కమ్మగా,తియ్యగా పాడుతున్నాడు?" అనుకుంటూ ఆ తియ్యదనాన్ని ఆస్వాదిస్తూ అలా వుండిపోయినాను నన్ను మరిచి. చాలాసేపటిదాకా ఆ గానప్రవాహం అలా సాగుతూ వుండిపోయింది.

అది ఆగినప్పుడు... ఆలోచించాను "ఎవరతను? ఈ రోజునే వచ్చినాడా? నిన్నటిదాకా ఆ ఇల్లు ఖాళీగానే వుంది. అట్లా అంత అద్భుతంగా ఎట్లా పాడగలిగినాడు?"

అతన్ని చూడవలెనని హృదయం కొట్టుకు పోయింది. తెలుసుకోవాలనిపించింది అతడెవరో ఎట్లాగు?

పోయి కిటికీ తెరచి చూస్తే ఏమీ కనిపించలేదు. అవతల కిటికీలు తెరచిలేవు. పోయి అడిగితే? ఏమన్నా అనుకుంటాడా? ఇట్లాంటి స్త్రీలు కూడా వుంటారా? అని అనుకుంటాడేమో. తెగించిన స్త్రీలే ఇట్లాంటి సాహసాలకు పూనుకుంటారని మన ఆంధ్రదేశమంతా గాఢంగా నమ్ముతుంది. అందరి లాంటి వాడే అయితే అతను అట్లాగే భావించి, భయపడి తలుపు మూసేసుకుంటే?

ఆటువంటి సాహసం చేయలేకపోయినాను. ఆ మధురమైన కంఠస్వరం మాత్రం నా గుండెల్లో మోగుతూనే వుంది.

రాత్రి పోయి లోకం తెల్లబడుతూ వున్నప్పుడు పక్కింటి కిటికీలు తెరచుకొని వుండటం గమనించాను. ఆత్రుతతో ఆ వంక చూస్తూ నిల్చున్నాను. ఎట్లాంటి రూపు దర్శనమిస్తుందోననే కుతూహలంతో. ఎంతసేపయినా ఆ మహానుభావుడెవరో అనుగ్రహించడే! ఇట్లా తన ఇంటిపక్క ఓ ప్రాణి తన దర్శనభాగ్యం కోసం ఎదురుచూస్తు వుందనే సత్యం ఎట్లా తెలియజేయాలతనికి?

ఏమీ ప్రయోజనం లేకపోయింది నా శ్రమకి. నిరాశతో ఈవలికి వచ్చేశాను.

ఓపెన్ ఎయిర్ థియేటర్లో కల్చరల్ ప్రోగ్రాం వుందని స్కూల్లో నోటీసు అందింది. ఆ సాయంత్రం తొందరగా ఇంటికొచ్చి స్నానం చేసి లేత నీలంరంగు చీరలో తయారయినాను. బయటికొచ్చి చూస్తే తాళం వేసి కన్పించింది పక్కింటికి.

"ఏం పనో అతనికి? ఇంతవరకూ రాలేదు ఎప్పటికి చేరుకుంటాడో ఇంటికి" అనుకుంటూ పోయినాను ప్రోగ్రాం స్పాట్‌కి. జనం బాగానే వొచ్చారు. మా కొలీగ్స్ అంతా ఓ వైపు కూర్చుని వున్నారు అప్పటికే పోయి కూర్చున్నాను వాళ్ళ సరసన.

'మైక్' ముందుకొచ్చి కూర్చున్నాడు ఓ వ్యక్తి. అతణ్ణి కూర్చున్న తర్వాతనే చూశాను, అతని ముఖం పచ్చగా వెలుగుతోంది చుట్టూవున్న లైట్ల వెలుతుర్లో. ఎవరూ అతణ్ణి పరిచయం చేయలేదు. అతనే పరిచయం చేసుకున్నాడు తనకు తానుగా.

అతని కంఠం గుర్తుపట్టి ఆశ్చర్యంతోనూ, ఆనందంతోనూ ఉక్కిరిబిక్కిరి అయిపోయాను. "ఇతనేనా ఆ గొప్ప గాయకుడు. ఎట్లా గుర్తించలేకపోయినాను. రాత్రి అంతసేపు ఆ గొంతు విని కూడా" అని మదనపడ్తూ వున్నాను.

ఆ గొప్ప గాయకుడు...... కమలేంద్ర...... తన పాటతో సమ్మోహితులను చేస్తూవున్నాడు అందరినీ. ఆ కంఠం ఎంతమందికుంటుంది? కంఠమూ, రూపూ ఇంత అందంగా, మధురంగా ఎంతమందికుంటాయి? ఎంత అరుదు అతడి కంఠమూ, రూపూ! నా పక్క ఇంట్లో మకాం పెట్టినది కమలేంద్ర అంటే నమ్మలేకపోతూ వున్నాను.

అందరూ కొట్టుకుపోతూవున్నారు అతని గాన ప్రవాహంలో. మైమరచి... తమను తాము మరచిపోయి... ఎన్ని బాధలూ, వ్యధలూ వున్నా అన్నిటినీ త్యజించి ఆ రసగంగలో హాయిగా తమనుతాము సేదతీర్చుకుంటూ... తమ సర్వస్వ మూ కమలేంద్రకి అర్పించినట్లు ఊగిపోతూ వున్నారు. నేను కూడా!

అతడు తన గానాన్ని ఆపి ఎంతసేపయ్యిందో ఎవరికీ తెలీదు. ఎప్పటికో తెలివొచ్చింది నాకు. పోయి అతడ్ని కౌగలించుకుని అభినందనలు తెల్పాలని మనసెంతగా ఉవ్విళ్ళూరిందో... ఆ జనం... అంతమంది పెద్దల్లో... ఆగిపోయాను.

కరతాళ ధ్వనులు... ఎన్ని మైళ్ళ వరకు వ్యాపించి వుంటుందో ఆ శబ్దం. అట్లా తెలిపారు ప్రేక్షకులు తమ ఆనందాన్ని, అభినందనని. కొంతమంది స్టేజి ఎక్కబోతూవుంటే అక్కడనే వున్న కొద్దిమంది వాళ్ళను బలవంతాన ఆపగలిగారు.

ఐదు రోజులపాటు అట్లా తన గానాన్ని వినిపిస్తాడని తెలిసింది నాకు రోజూ రావాలని వెంటనే నిశ్చయం చేసుకున్నాను.

ఈ లోపల అతడ్ని ఎట్లాగైనా కలవాలనే ఆవేదన నాలో ఉధృతమైపోయింది. లేకపోతే నిలిచేట్టు లేదు హృదయం.

రాత్రి తొమ్మిది గంటలప్పుడు వినిపించింది పక్కింటి తలుపు తీస్తున్న చప్పుడు. అద్దం ముందు కూర్చుని ఓసారి చూసుకొని, తృప్తికలగక... ఏమేమో సరిచేసుకొని... ఇంకా అసంతృప్తి అట్లానే మిగలగా... ఎట్లాగో అలాగే అనుకొని గుండె చిక్కబట్టుకొని పక్క ఇంటిలోకి పాదం మోపినాను.

"ఎవరూ?" అన్న ఆ కంఠానికి ఉలిక్కిపడి చూశాను ఆ వేపు. కనుబొమ్మలు ముడివేసి ప్రశ్నార్థకంగా చూస్తున్నాడు కమలేంద్ర లోపలి గుమ్మం వద్ద నిల్చొని.

ధైర్యాన్ని కూడదీసుకుని చిరునవ్వు నవ్వాను. ఆపైన "నేను" అంటూ ఎవరినో చెప్పి "ఇట్లా రావడం మీకేమీ అభ్యంతరం లేదుకదా" అంటూ అతని వంక చూశాను.

విని అతను కూడా నవ్వాడు ఎంతో అందంగా. మగవాళ్ళు కూడా అందంగా నవ్వగలరని అప్పుడే తెలిసింది నాకు. తల అటూ, ఇటూ వూపించి



"కూర్చోండి" అని తను లోపలికిపోయి ఒక్క నిమిషంలో 'టీ' కలుపుకొనివచ్చి "తీసుకోండి" అని ఇచ్చారు.

"ఇంతవేళప్పుడు టీ ఎందుకండీ" అని అడుగుతూనే అందుకొని "మరి మీకో" అన్నాను. "నాకు లేకపోయినా పర్వాలేదు" అని అంటూ ఏదో ఆలోచనలో మునిగిపోయినాను.

టీ తాగి, మౌనంగా వుండిపోయిన అతని వంక అట్లానే చూస్తుండిపోయాను. నన్ను పట్టించుకోని వాడిమల్లే అతను ఏదో అట్లా వుండిపోవటంతో ఆశ్చర్యంతో పాటు కోపం కూడా కలిగింది నాకు.

"సామాన్యురాలిని నిర్లక్ష్యం చేస్తువున్నాడా నన్ను! తన పేరు ప్రతిష్ఠలకి భంగకరమని భావిస్తున్నాడా నేనిట్లా రావడం? లేకపోతే 'నీవెక్కడ, నేనెక్కడ' అని తన మౌనం ద్వారా చెప్పాలనుకుంటున్నాడా?" అని భావించుకుంటూ వుండిపోయినాను.

అప్పుడే ఈ లోకం తెలిసినట్లు "క్షమించండి మిమ్మల్ని ఇబ్బంది పెట్టినట్లున్నాను. ఏదో ఆలోచనలు మెదిలాయి మిమ్మల్ని చూడగానే" అంటూ సంజాయిషీ చెప్తూవున్న అతని ముఖంలోని 'ఫ్రాంక్‌నెస్'ని మెచ్చుకుంటూ "నన్ను చూడగానే మెదిలాయా" అని ఆశ్చర్యం కనపరచాను.

అకస్మాత్తుగా తానేదో బయటపడిపోయినట్లు కంగారు పడిపోయాడు కమలేంద్ర. అతనికి ఏంచెప్పాలో తోచలేదన్నట్లు ఆ కంగారు చూస్తే తెలిసింది.

"మీకు వివాహమయ్యిందా?" అని అడిగాడు తమాయించుకుని.

"చేసుకోవాలని లేదు" అన్నాను తడుముకోకుండా, నిబ్బరంగా."

"అదేమిటి?"

"నన్ను భరించే మొగాడెవరూ కనిపించలేదు"

"అంతపాటి వాళ్ళన్నమాట" అంటూ అతడు క్షణకాలం ఏదో వెదుకుతున్నట్లు నా కళ్ళలోకి చూసి, చూపు మరల్చుకున్నాడు. నా మాటతో అతడికి నా విషయం బోధపడివుంటుదనుకున్నా కాస్తయినా. అంత పెద్ద గాయకుడి సమక్షంలో నా నోటికి అంత సాహసం ఎట్లా కలిగిందో మరి! ఎంత పెద్ద గాయకుడైనా స్త్రీల ముందర తలవంచాల్సిందేనని నాకు తెలుసును. ఏమడిగినా తృటిలో నానుండి వస్తూవున్న జవాబులకి అతడు ఆశ్చర్యపడే వుంటాడు. నాలాంటి స్త్రీని ఇంతవరకూ చూడలేదన్నట్లు అతడి వాలకం చెప్తోంది. లోకాన్ని ధిక్కరించే సాహసం చేయపూనుకున్న నాకు కమలేంద్రతో కబుర్లాడటం కష్టమని తోచనే లేదు.

"ఒక్కపాట వినిపిస్తారా నాకు" అంటూ అభ్యర్థిస్తూ అడిగానతనిని.

నా వంక ఏదోగా చూసి కుర్చీలోంచి లేచి నిలబడ్డాడు. మౌనంగా కిటికీ వద్దకుపోయి బయట

కుమాపి ఒక్క నిమిషం ఇటు తిరిగివాడు. నేను అతని కదలికలను దీక్షతో చూస్తున్నాను.

"ఈ వాడే కనుగొన్నాను నా హృదయు బాధని......" అంటూ పాడుతూ ఆ పాటలో లీనమయిపోయివాడు కమలేంద్ర. ఆ పాట చెప్తూవున్న ఎన్నో అర్థాలను దేహం మరచి వింటూండిపోయాను. క్షణాలు గడుస్తున్నకొద్దీ నా దేహం కంపిస్తోంది. నిలవలేకపోయివానక్కడ. ఒక్క పరుగుతో నా ఇంట్లోకి వచ్చిపడినాను.

"ఎందుకు అట్లాంటి పాట పాడినాడు కమలేంద్ర...... నన్ను తన దగ్గరకు లాక్కోవాలనే నా... ఎట్లాంటి సమ్మోహనాస్త్రం వుందతని దగ్గిర" అని తల్లడిల్లుతూ మంచమెక్కి పొర్లాను. మళ్ళీ పోవాలనిపించింది అతడి వద్దకి. పోయి "ఈ బాధంతా నా కోసమేనా" అని అడగాలనిపించింది.

నిమిషాలు గడిపోతాయా ఒక స్త్రీని పురుషుడు ఆకర్షించడానికి లేక ఒక పురుషుణ్ణి స్త్రీ ఆకర్షించడానికి. అతడు నా హృదయంలోకి ప్రవేశించాడు ఇంతకుముందే. నేనూ అతణ్ణి ఆకర్షించినాను...... ఎంతమంది స్త్రీలు అతనికోసం తపించిపోతూ వున్నారో పిచ్చిగా. నమ్మకం లేదు ఇప్పటిదాకా అతను స్త్రీలని తాకకుండా వుండినాడా అనుకోడానికి. ఎంతమంది అతడి బాహువుల్లో బందీ అయినారో... నాకూ అట్లా కావాలని అనిపిస్తూ వుందా?

నిద్రరాదు ఇంక ఈ రాత్రికి.

○ ○ ○

తలుపులు మోగుతూవున్నాయి. ఎంతసేపట్నుంచి మోగుతున్నాయో... మెలకువ వచ్చింది. కళ్ళు నలుముకుంటూ గడియారం వంక చూశాను. తొమ్మిది కావస్తోంది. తలుపు చప్పుడు వినవచ్చి దిక్కున లేచిపోయినాను.

తెరిస్తే ఎదురుగా కమలేంద్ర! కదలక మెదలక కళ్ళు విప్పార్చుకొని చూస్తూ వుండిపోయినాను అతని వంక.

చొరవగా లోపలికి వొచ్చి ఇల్లంతా కలయ చూసాడు. నేను కదిలినప్పుడు. "ఎందుకు వచ్చాడు నా ఇంటికి?" అనుకుంటూ వున్నాను విస్మయంతోటి.

"ఎందుకట్లా పారిపోయినావు రాత్రి" అని గుచ్చిగుచ్చి చూస్తూవున్నాడు కళ్ళల్లోకి. ఏమయిపోతూవుంది నా ధైర్యమంతా? అతడి ప్రశ్నకి

జవాబివ్వడానికి నోరు రావట్లేదేమి? రాత్రే కదూ నా ధైర్యం గురించి, తెగువ గురించి గొప్పగా అనుకున్నది మరెందుకిట్లా? ఏమని చెప్పాలతనికి?

"ఏమో!" అన్నాను ఆఖరుకి.

"అట్లా చెప్తే ఊరుకోను. నాకు నిజం కావాలి" అంటున్నాడు చనువుగా, హక్కువున్నట్లు. ఆమైనే చూశాను అతడి ముఖంలోకి. ఎట్లా నవ్వుతూవున్నాయో కళ్ళు నన్ను ఆటపట్టించాలని చూస్తూవున్నట్లుంది. ఎందుకు చెప్పాలసలు అతనికి సమాధానం? ఎవరతను ఆ ప్రశ్న అడగడానికి? అట్లా అయితే రాత్రి ఎందుకు వెళ్ళానో అతని వద్దకి... హృదయంలో ఓటమి భయం మెదులుతోంది.

"మీ పాటకి నిలవలేకపోయాను" అన్నాను.

"అంత హీనంగా పాడానా"

"కాదు... కాదు నా మనసు నిలవలేదు... ఏదో బాధ కలిగింది."

"నా మనసే చెప్పినానే ఆ పాటలో"

అయస్కాంతమతడు. స్త్రీలని ఎట్లా తనవేపు తిప్పికుంటాడో... తెలిసింది. అయినా నా హృదయం అతన్నే కోరుతుంది. నేను పతనం వేపు

పయనిస్తూవున్నానా... అతడు ఎంతపెద్ద వ్యక్తి అయితే మాత్రం అతడి మాయలో చిక్కుకుంటానా అన్న నేను... చిక్కుకున్నాను. బయటకు రాగడం నా శక్యంలో లేదు ఇంక. "కమలేంద్ర! వెళ్ళిపో" అంటోంది దేహం. "ఈ దేహం నీదే" అంటోంది హృదయం.

ఎట్లా చేరువయినావో... నిల్చున్న అతడి కళ్ళలోకి నా హృదయబాధని తెలియచేస్తూ దీనంగా చూశాను. అబ్బురంగా చూస్తూవున్న అతడి భుజాలమీద చేతులువేసి ఛాతీమీద తలవాల్చినాను.

స్కూలుకి పోవాలన్న ధ్యాస ఇసుమంతయినా కలగనేలేదు నాకు. మర్చేపోయినాను ఆ విషయం. నా వీపు చుట్టూ అల్లుకుంటున్న ఆ చేతుల స్పర్శకి పులకరించిపోతూ కావలించుకున్నానతడిని. నన్ను తన దేహానికి బలంగా అదుముకొని పెదవుల మీద ముద్దుపెట్టుకుని "నన్ను జయించినావు కదా ఎట్లాగైనా" అని ప్రేమతో అంటూవుంటే మాటలాడటం ఇష్టంలేక అట్లానే వుండిపోతూ వొదిలినాడు.

"స్కూలుకిపోవా" అన్నాడు. జ్ఞాపకమొచ్చింద ప్పుడు నాకు. వొదలలేక, వొదిలి అప్పుడు స్కూలుకి తయారయ్యాను. అప్పటిదాకా అతడక్కడనే వుండిపోయాడు.

నేను మంచిగా తయారయి రాగానే అతడు కళ్ళార్పకుండా అద్భుతవస్తువుని చూస్తున్నట్లు ఎంతో ఆనందంతోటి కళ్లల్లో మెరుపులు కురిపిస్తూ చూశాడు. తొలిమారు సిగ్గుపడ్డాను నవానాని ముందు.


"ఇంక నేను పోతాను" అన్నాను అతని ఇంట్లో వున్నదానిమల్లే.


"ఒక్కసారి" అంటూ కమలేంద్ర ఎంతో వేగంతోటి నన్ను లాక్కుని తెల్లగా, సన్నగా మెరుస్తూవున్న నా నడుంని ముద్దుపెట్టుకుని వొదిలాడు. ఆ స్పర్శతో దేహమంతా వొణికింది. అతడిమీద ప్రేమగోదావరి ప్రవాహమయింది.

నాతోపాటు అతనూ బయటకు వచ్చాడు. ఇంటికి తాళంవేసి కొంతదూరం పోయి వెనక్కి చూస్తే అతడు నా వొంకే చూస్తూ గాల్లో ముద్దుపంపాడు. చిరునవ్వుతో వెళ్ళిపోయాను.

స్కూల్లో పిల్లలకి పాఠాలు చెప్తూవున్నవన్న మాటేకాని ధ్యాసంతా కమలేంద్ర మీదనే వుంది. అతడి ముద్దులు, అతడి ఛాతీకి ఒత్తుకుపోయిన నా మెత్తని రొమ్ముల స్పర్శ, ఆ కావలింతల్లోని తియ్యదనం... చివరన అతడు నడుం మీద పెట్టిన ముద్దు తాలూకు అనుభూతి... రాత్రికి ఆహ్వానం పలుకుతున్నాయి.

స్టాఫ్‌రూంలో నా ఎదురుగా కూర్చుని "ఈ వేళేమిటి చాలా హుషారుగా అనిపిస్తున్నారు?" అని అడుగుతున్న చంద్రశేఖర్ వంక చూపి నవ్వుగా






నవ్వాను. దానికే అతడు ఎంతో సంతోషపడిపోయి, అదే పెద్ద వరమైపోయినట్లు వణికిపోయినాడు.

ఏవో మాట్లాడుతూ వున్నాడు చంద్రశేఖర్. నాతోటి కబుర్లాడాలని ఎట్లా తాపత్రయ పడుతూ వుంటాడు ఈ జీవుడు? నా వొంటిని తాకాలని బల్లమీద పెట్టిన చేతుల వొంక తన చేతుల్ని జరుపుతూవుంటాడు. మామూలుగా అన్నట్లు అతడి వేళ్ళు సమీపానికి రానిచ్చి నేను చేతులు దించేస్తాను. అట్లా అతణ్ణి బాధపెట్టడమంటే నాకెంతో సరదాగా వుండి... హాయిగా నవ్వుకుంటాను తరువాత.

అతణ్ణి మరికాస్త ఏడిపించాలనే కోర్కె కలిగింది. "చంద్రశేఖర్! నిన్న సాయంత్రం పాటలు పాడినాడు చూడూ... కమలేంద్ర... అట్లాంటి అందగాణ్ణి ఇంతవరకూ చూడనేలేదు నేను" అన్నాను. అయితే అతడి మాట అనుకోగానే శేఖర్ తనముందు మరొక వ్యక్తిని అందగాడని చెప్పే స్త్రీతోటి ఏమని మాట్లాడతాడు ఏ పురుషుడైనా... క్లాసుకి టైమయ్యిందంటూ అట్లానే లేచిపోయినాడు.

పెదాలు దాటి రాబోతున్న నవ్వును ఆపుకుంటూ మోచేతిని బల్లమీద పెట్టి అరచేతిని గడ్డానికి ఆన్చి వేళ్ళు పెదాలమీద పెట్టి కమలేంద్ర మాటల్నీ, రూపునీ మననం చేసుకుంటూ వుండిపోయినాను.

ఆ సాయంత్రం కూడా ఓపెన్ ఎయిర్ థియేటర్‌కి జనం నిన్నటి మాదిరే వచ్చినాను. మళ్ళీ పులకరించిపోయినాను కమలేంద్ర కంఠానికి.

నా హృదయం తపించిపోతోంది ఎప్పుడు అయిపోతుందా ఈ కచేరీ, కమలేంద్ర సన్నిధిలో ఎప్పుడు నన్ను నేను మరచిపోతానా అని. నేను ఆత్రుత పడేకొద్దీ ఇంకా ఎక్కువకాలం అక్కడనే గడుస్తున్నట్లు వుంది నాకు. నా వొంక చూడకుండా తన మానాన తాను పాడుకుంటూ పోతున్న అతణ్ణి చూసి రోషమొచ్చింది నాకు. అంతా పరవశులై ఆ గానాన్ని ఆస్వాదిస్తూ వుంటే నేనొక్కదాన్నే లేచి కోపంతోటి గబగబా అక్కడనుండి ఇంటికి వచ్చేశాను.

ఇంటికి వొచ్చాక "మరికొంచెం సేపు అక్కడనే వుంటే బాగుండేదేమో ఆ మాత్రం ఓర్పు లేకపోయిందే" అనుకున్నాను. మైక్ ముందు కూర్చున్నాక ఏమీ గుర్తుండవేమో అతడికి. అట్లా లీనమైపోతాడేమో తనపనిలో... అనుకుంటూ అయినా వొచ్చేశాను గదా అని... ఆలోచించి... వంట ప్రారంభించాను ఇద్దరికీ. ఈ రాత్రి ఎట్లాగైనా అతడికి నా వంట రుచి చూపించాలన్న కోర్కె హృదయంలో మొలిచింది.

పప్పు, చిక్కుడు కూర వొండాను. జాడీలో నిమ్మకాయ ఊరగాయ వుంది. 'ఓ సారి నా కూరలు నాలికమీద వేసుకుని రుచిచూసి తృప్తిపడ్డాను. బాగానే వున్నాయి. అయినా అతడికి ఈ కూరలు నచ్చుతాయా? అతడు ఉప్పు, కారమూ తక్కువ తినే మనిషయితే ఎట్లా? చప్పటి కూరలు తినే మనిషేమో ఎట్లా తెలుస్తుంది నాకు... ఏమో చూద్దాం అనుకున్నాను.

చూశాను బయటకొచ్చి. అప్పుడే వొచ్చి తాళం తీస్తూవున్నాడు కమలేంద్ర. అతడు తలుపుతీసి లోపలికి పోబోతూవుంటే నేనూ పోయాను. అతడు తలుపులు మూయబోతూ నన్ను చూసి ఆగినాడు.

ఇద్దరమూ కళ్ళతో ఒకర్నొకరు ప్రేమగా కొద్దిక్షణాలు చూసుకున్నాక "మధ్యలోనే వచ్చేశావే మిటి బాగాలేదా నా పాట" అన్నాడు కొంచెం విచారమైన ముఖంతో.

నవ్వొచ్చింది అతడి నాలకానికి. "అదేం కాదు. దానికి వేరే కారణముంది.' అని చెప్తూ ఆగాను. "అతడు నన్ను పట్టించుకోలేదనే కదా నేను వచ్చిందీ... మరెట్లా అతడు నేను మధ్యలో వొచ్చేశానని చెప్తున్నాడు?" అనుకుంటూ.

"నన్ను గమనించావా అక్కడ" అన్నాను ఆశ్చర్యంగా.

"ఎట్లావుంటాను చూడకుండా. నీకు నచ్చలేదే మో అని సరిగా పాడలేక పోయినాను. నీవు అక్కడనుండి వెళ్ళినాక" అన్నాడు చొక్కా తీసివేస్తూ.

కొంచెం బాధకలిగినా ఆనందం కలిగింది అతడామాటలు చెప్పిన తరవాత.

"ఈ పూట నీవు నా వంట రుచిచూడాలి" అన్నాను అతడి ఛాతీవంక చూపు నిలుపుతూ.

"ఎంత భాగ్యం!" అన్నాడు సంతోషం వెలిబుచ్చుతూ.

"అయితే తొందరగా స్నానం చేసిరా" అని వెళ్ళబోతూవుంటే తన చేతిలోని చొక్కాను నా నడుంచుట్టూ వేసి తన వద్దకు లాక్కొని అదుముతూ వుంటే ఆ సరసమైన చేష్టకి ఒళ్ళంతా తుళ్ళిపడుతూంటే...... కనిపించనీయకుండా బయటకి విడిపించుకొని నవ్వుతో పరిగెత్తాను.

ఇంట్లో అన్నీ తయారుగా వుంచి ఎదురుచూస్తూ కూర్చున్నాను. మతిస్థిమితం తప్పేట్లు తయారయి వస్తున్న కమలేంద్రను చూసి చిరునవ్వుతో స్వాగతం చెప్పాను.

తనకి వడ్డిస్తూంటే "నీకో" అన్నాడు. "తర్వాత" అని చెప్పాను. "అట్లాకాదు నా ఎదురుగా కూర్చో" అంటూ బలవంతాన నన్ను కూడా కూర్చోపెట్టినాడు. తొలిముద్ద నా నోట్లో పెడితే పులకరించిపోతూ నేనూ అతడికి తొలిముద్ద అందించాను. ఎట్లావుందో ఆ అనుభవం! ఎన్ని జన్మలకి ఇట్లాంటి అదృష్టం లభిస్తోందని ఉప్పొంగిపోతూ తింటున్నాం ఇద్దరమూ. కళ్ళతో మాట్లాడుకుంటూ ప్రేమగా చూసుకుంటూ తియ్యగా తింటూవున్నాం. మధ్యలో అతడికి పొలమారితే నెత్తిమీద చేతితో తట్టినాను కంగారుగా. నవ్వుతో ఆమైనే అన్నం తింటోన్న ఆ నోటితోనే బుగ్గమీద ముద్దుపెట్టినాడు. ఎంత మధురంగా వుందనీ ఆ ముద్దు! నేను తక్కువకాదని నిరూపించుకోవాలనే తహతహతో నేనతడి పెదాలమీదనే ముద్దుపెట్టినాను. అట్లా ఎంతసేపు వుండిపోయామో......!

నవ్వుకుంటూ విడిపోయి భోజనం కానిచ్చాము.

"జ్యోతిర్మయి! ఇట్లాంటి అమృతం లాంటి భోజనం ఇప్పుడే రుచి చూశాను" అన్నాడు కమలేంద్ర.

"అంతా వొట్టిదే! మొహమాటానికి అంటున్నావ్" అన్నాను.

"నీవేమైనా అను. నిజంగా నీ వంట అమోఘం" అంటూ నిజాయితీగా చెప్తోన్న అతడి కళ్ళమీద పెదవులు వొత్తి వొదిలాడు.

"నిన్ను భరించటం నిజంగానే కష్టంలాగుందే" అనిభయం నటిస్తూ చటుక్కున నన్ను పైకెత్తివేసి గిరగిరా తిప్పేసాడు.

"పడిపోతాను. కళ్ళు తిరుగుతున్నాయ్" అని భయంగా అరిచేసరికి ఆపాడు. నేను కిలకిలా

నవ్వుతో అతని కంఠాన్ని కావలించుకొని "నిజంగా అన్లేదు" అన్నాను చిలిపిగా.

పక్కమీదకి చేర్చి వీణని శృతిచేసినట్లు నా వొంటిని తన చేతివేళ్ళతో మీటుతూవుంటే మైకం కమ్మింది నాకు. ఇద్దరమూ ఎంతగా పోరాడామో బాహాబాహీ ఎవరమూ ఓడిపోకూడదనే ఆవేశంతో ఆ 'యుద్ధం' లోకి దిగినాము. ఎవరు గెలుస్తారు? కృష్ణుడా లేక రాధనా? మన్మథుడా లేక రతీదేవా? చంద్రుడా లేక తారనా? ఇద్దరమూ ఓడినాం...... ఇద్దరమూ గెలిచినాం చివరికి.

అయినా తృప్తిలేదు మా ప్రాణాలకి. ఆ ఒక్కసారికే ఎట్లా కలుగుద్ది తృప్తి? బతుకంతా ఇద్దరమూ ఇట్లానే ఒకరి కావలింతల్లో మరొకరు ఇమిడిపోయి హృదయమంతా విప్పి మాట్లాడుకుంటూ వుండిపోవాలి. అప్పటిదాకా తనివితీరదు నాకూ, అతడికీ.

o o o

మిగతా మూడు రోజులకీ జనం పలచబడిపోయారు కచేరీకి. జనం సంగతి నాకు బాగా తెలుసును. కొత్తలో వింతగా వొచ్చి, హృదయాల్ని కదిలించే పాటలకి పరవశించిన ఈ జనం రెండురోజులు గడిచేసరికి మొహం మొత్తింది. అవే ఏ రికార్డింగు డాన్సులో అయితే ఎన్ని రోజులయినా ఎన్ని ...లున్నా మూసుకొని వొచ్చి కళ్ళింత చేసుకొని మాసేవాళ్ళు. అదీ ఆ జనం సంగతి!

హృదయంలో ఏదో ఆందోళన కలుగుతోంది నాకు. ఇంకొద్ది కాలంలో కమలేంద్ర ఈ వూరికి వొచ్చిన కార్యం అయిపోతుంది. ఎట్లాగైనా అతడు వెళ్ళిపోవాలి. అతడెళ్ళిపోతే నేనేమయిపోనిక్కడ! అతడ్ని వొదిలి ఎట్లా బతుకను! నన్ను కూడా తీసుకుపోతాడా తనవెంట? తన జీవితాన్ని నాతో పంచుకోడానికి అంగీకరిస్తాడా? అనుకుంటూ వున్నాను.

ప్రతిక్షణమూ ఇట్లా బాధపడుతూనే వున్నాను. నా బాధను అతడితో చెప్పుకోలేకపోతున్నాను. ఇద్దరమూ ఒకే కంచంలో తింటున్నా, ఒకే మంచం మీద పడుకుంటున్నా నాలో ఈ వేదన కలుగుతూనే వుంది.

చివరి కచేరీ కూడా పూర్తయిన రోజున......

ఇద్దరమూ కావలించుకొని పడుకున్నాము. దేహాలకి తృప్తి కలుగుతున్నా హృదయానికి శాంతిలేదు. మవునంగా నా రొమ్ములమీద తలపెట్టుకుని పడుకున్నాడు కమలేంద్ర. అతడి ఉంగరాల జుట్టులోకి వేళ్ళుపోనిచ్చి కదుపుతూ వున్నాను.

"జ్యోతీ! రేపు నేను వెళ్తున్నాను" అన్నాడు అతడు.

"వెళ్ళవలసినదేనా" దీనంగా అడిగాను.

"ఏమి చేయను వుంది" అని పక్కన పడుకున్నాడు.

"నేనో..." అన్నాను అతడి కళ్ళను వెతుకుతూ.

కొద్ది నిమిషాలు అతి మవునంగా గడిచిపోయినాయి. వెచ్చని శ్వాస ఒకరి ముఖానికి ఒకరికి తగులుతోంది.

"నాతో వస్తావా?" అంటూ అడుగుతున్నాడు అతడు. దాని కోసమే వేచివున్నట్లు నేను "నిజంగా చెప్తున్నావా" అని సందేహపడుతూ అడిగాను.

"నీవు లేక నేనెట్లా జీవించను జ్యోతి" అని తన తలని నా రొమ్ముల మధ్య దాచుకున్నాడు.

దూదిపింజలా ఎగిరిపోతున హృదయాన్ని సంబాళించడానికి ప్రయత్నమేమీ చెయ్యక "తర్వాత లోకం మీది భయంతో నన్ను వొదలవు కదా" అన్నాను అతడ్ని అదుముకుంటూ.

"మరణాన్నయినా ఆహ్వానిస్తాను కానీ నిన్ను వొదలటంటే వొదలను ఏమైనా" చెప్తోన్న అతడిలో కరిగిపోతూ "కమల్! చావయినా, బతుకయినా నీతోనే జీవితం" అన్నాను.

ఆనాటితో ఆ వూళ్ళో నా టీచరు ఉద్యోగం ఖతం.

●

### "చదివింపు

సుబ్బారావు పెళ్ళి జరుగుతుంది. తాళి కట్టే కార్యక్రమం పూర్తయింది. చదివింపుల కార్యక్రమం మొదలయింది.

"పెళ్ళికూతురికు, పెళ్ళికుమారునికి ఎవరైన చదివింపులు చదివించేవారు ఉంటే చదివించవచ్చు" అన్నాడు పురోహితుడు.

"పెళ్ళి కుమారుడ్ని ఆశీర్వదించి అతని పిన్ని 'ఒక స్టీల్ బిందె' "

"పెళ్ళికుమారుడ్ని ఆశీర్వదించి అతని బాబాయ్ ఒక ఫ్యాన్."

పెళ్ళి కుమారుడ్ని ఆశీర్వదించి అతని అక్కగారూ, అని తడబడుతూ ఆగిపోయాడు పురోహితుడు.

"పెళ్ళికుమారుడ్ని అక్క గారు ఏమి చదివించారో చెప్పండి పంతులుగారు. తడబడతారెందుకు అని అడిగారు కుతూహలంగా పెళ్ళికొచ్చిన వాళ్ళందూ!

"ఏముంది! 5 లీటర్ల కిరోసిన్ డబ్బా, డజన్ అగ్గిపెట్టెలు" అని గతుక్కుమన్నాడు పురోహితుడు!

యల్. శిరీష (గుంటూరు)



### ప్రేమంటే ఇదే

రాంబాబు తన ప్రేయసితో జయ! నేను నిన్ను ప్రేమిస్తున్నాను. నిన్ను నీ అందాని ఎంతగా ప్రేమిస్తున్నాను అంటే నీ కోసం నువు ఏం చెయ్యమన్నా చేస్తాను. ఆకాశంలో మంచి తారలను తెమ్మన్నా తెస్తాను. కొండమీది నుండి పాతాళంలోకి దూకమన్న దూకుతాను.

తల్లిని చెయ్యమంటే ఏడాది తిరగకముందె చేస్తాను. కాని... ఒక్కటి మాత్రం చెయ్యలేను"

"అదేమిటి?" అంది జయ.

అతని మాటల బుట్టలో పడిపోయి మురిసిపోతు, కౌగిలిలో కరిగిపోతు.

"నీ మెడలో తాళికట్టి నిన్ను ఇల్లాలిని చెయ్యలేను" అన్నాడు రాంబాబు.

బలరాం (అలియాబాద్)

### ఓర్నీ!

"ఒక్కముద్దు ఇవ్వవూ."

"ఆహా"

"కసిదీరా కౌగిలి"

"ఊహూ"

"తడిక చాటుందిరా"

"బాగుండదు"

"కొత్తచీర నలిపేస్తా"

"పాతదే."

"చిర్రెక్కించే చుంబనం" అన్నాడతను

"వొద్దు" అంది ఆమె.

"ఏంటయ్యా! ఇందాకట్నించి చూస్తున్నా ఆ అమ్మాయిని ఏదేదో అంటున్నావ్ తిక్కతిక్కగా ఉందా" అక్కడే ఉన్న ఒక వ్యక్తి రెచ్చిపోయాడు.

"ఆ అమ్మాయితో నే అన్నవన్నీ నవలల పేర్లండి బాబూ— కావాలంటే చూడండి— ఈ నవల పేరు 'ఇప్పుడే ఇచ్చెయ్' — దీని పేరు —'రాత్రికిరా'—"చూపించాడు పుస్తకాలు అద్దెకిచ్చే షాపు అతను. "ఓర్నీ! పిల్లదుంపతెగ భలే పేర్లున్నాయే" ఆ వ్యక్తి తిట్టుకుంటూ వెళ్ళిపోయాడు.

పుట్టా శ్రీధర్ (గద్దలగుంట)